ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు : 10



## డేంజర్ జోన్‌లో కడెం ప్రాజెక్టు

### కడెం ప్రాజెక్టుకు
# ముప్పు లేదు

ప్రజలు అప్రమత్తంగా మెలగాలి

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి



ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి )

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు ముప్పు వాటిల్లుతుందని డేంజర్ జోన్ లో ఉందని ప్రచారం జరుగుతున్న దరిమిలా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కలెక్టర్ తో ప్రాజెక్టును శనివారం సాయంత్రం సందర్శించి ప్రాజెక్టుకు ఎలాంటి ముప్పు లేదనిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి దశలోనే ప్రాజెక్టు నిర్మాణానికి 9.90 కోట్లతో పనులు పూర్తి చేశామని పటేల్ వివరించారు అయితే ఈ వర్షాల వల్ల నీటి ప్రవాహం ఇన్ఫో పెరుగుతున్న దృశ్య ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా మెలగాలని ఎలాంటి ప్రమాదాలు కలక్కుండా జాగ్రత్త వహించుకోవాలని దీనికి అ ధి కారులు కూడా ఎప్పటికప్పుడు ప్రజల్ని పరిశీలించాలన్నారు ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఎస్పీ పాల్గొన్నారు

### పరివాహక ప్రాంత ప్రజలు, అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

**కడెం ప్రాజెక్టు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారుజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం కడెం ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫ్లో అవుట్ ఫ్లో వివరాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని నిరంతరం పరిశీలించాలని సమీప ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పశువుల కాపరులు, రైతులు, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిసర ప్రాంతాలు, లోతట్టు...మిగతా 2లో



మిగతా 11లో

### కడెం ప్రాజెక్టుకు భారీగా వరద

**18 గేట్లు ఎత్తివేత - దిగువకు నీరు విడుదల**

### వర్షాల దృష్ట్యా ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మిగతా 2లో



మిగతా 2లో

### రవాణాకు ఇబ్బందులు కలగకుండా మరమ్మత్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ విషయంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 15.6 టి.ఎం.సి. నీరు ఉందని, ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టి.ఎం.సి. నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేసే బిచ్చగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా సిబ్బందితో కొండగట్టు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణాకు ఇబ్బందులు కలగకుండా మరమ్మత్తు చర్యలు చేపడతాం

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ప్రజా జ్యోతి**

వర్షాల కారణంగా జిల్లాలో రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామానికి వెళ్లే రహదారి పైన ఉన్న లో లెవెల్ వంటేనకు ఇరువైపులా కోతకు గురైన రహదారిని పరిశీలించి పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు సందర్భంగా కొమరం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో



ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మద్దు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను



ఆదేశించారు. గత రాత్రి నుండి ఉదయం వరకు జిల్లాలో భారీ వర్షం కురిసినందున వాగులు, ఒర్రెలు ఉతృతంగా ప్రవహిస్తున్నాయని,



ఎవరు దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. వ్యవసాయదారులు చేనులలో, పశువుల కాపరులు పశువుల మీదకు అడవికి వెళ్లకూడదని, నెలలు నిండిన గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు, ఆసుపత్రిలోని బర్త్ వెయిట్ సెంటర్లకు తరలించాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కొరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం. 8500844365 లో సంప్రదించవచ్చని తెలిపారు. జన జీవనానికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో వాగులు, కాజ్ వే ల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బందితో సహారా ఏర్పాటుచేసి అటువైపుగా ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల వారిని రక్షించడానికి ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయని, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని గుర్తించి వారికి పునరావాసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

### తుంపెల్లి వాగు పరిశీలన

కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి వాగుపై గల వంతెనను పరిశీలించారు భారీ వర్షాల కారణంగా కొమరం భీమ్ జిల్లాలోని వాగులు, ఓర్రేలు వంతెనలపై నుండి వరద నీరు ప్రమాదకరంగా నిర్వహిస్తుందని, ప్రజలు, వాహనదారులను ఎట్టి పరిస్థితులలో అటువైపు వెళ్లకుండా అధికారులు బందోబస్తు చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల సూచన ఉన్నందున గ్రామాలలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు తెలిసే విధంగా టామ్ టామ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, తహసిల్దార్ రియాజ్ అలీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# డేంజర్ జోన్‌లో కడెం ప్రాజెక్టు

## భారీగా చేరిన నీరు ఉధృతం

## ప్రాజెక్ట్ 17గేట్ల ఎత్తివేత



**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి )**

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం ప్రాజెక్టులోకి వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి డేంజర్ జోన్ లో ప్రాజెక్టు పడింది దీంతో అప్రమత్తమైన అధికారు లు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కడెం ప్రాజెక్టు గల 18 గేట్లలో 17 గేట్లను ఎత్తి దిగువన గోదావరిలోకి 1,56,376 క్యూసెక్కు నీటిని విడుదల చేసారు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , మత్స్యకారులు గొర్ల, పశు కాపరులు గోదావరి పరివాహక ప్రాంతంలోకి వెళ్ళద్దని హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి తీర ప్రాంతాలైన దేవునిగూడెం,రాంపూర్ బూత్కూర్, మున్యాల, గోడిసీర్యాల్ ,బుట్టాపూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ విశ్వాంబర్, నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దుగ ప్రాంతంలో నీరు వదలడం వల్ల పాండాపూర్ బ్రిడ్జ్ ఎడ్జ్ స్థాయికి చేరడంతో ఇరువైపులా పోలీసులు అప్రమత్తంగా కాపాలా కాస్తూ ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా గస్తు నిర్వహిస్తున్నారు దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇప్పుడేం జరుగుతోని బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో ఉన్నారు.

# పరివాహక ప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలకు వెళ్ళరాదని హెచ్చరించారు. అధికారులు నిరంతరం 24 గంటలపాటు అప్రమత్తంగా పనిచేస్తున్నారని, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన, అత్యవసర సమయాల్లో ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను 9100577132 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు విట్టల్, తహసిల్దార్



ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ అధికారులు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# వాగులను తలపిస్తున్న రహదారి- ప్రమాదాలకు నిలయం గా రోడ్డు

### ఇబ్బందులకు గురవుతున్న వాహనాదారులు

### డ్రైనేజీ వ్యవస్థ లేకే ఈ దుస్థితి.



**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)**

అధిక వర్షాలతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో నీ వాగులు వంకలు చెరువులు ఉప్పొంగి పొగ గ్రామాల్లో సైతం గల రోడ్లు వాగులు, వంకలుగా తలపిస్తున్నాయి పెంబి మండల కేంద్రానికి సత్తెనపల్లి మీదుగా వెళ్లే రహదారి వర్షాకాలంలో వాగుని తలపిస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఎడతెరిపి కురుస్తున్న వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతోంది. రోడ్డుపై నిలిచిపోయిన నీటిలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. తరచూ వాహనాలు ఆగిపోవడంతో రాకపోకలు అంతరాయం కలుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."తక్షణమే రహదారికి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి నీరు వెళ్లే మార్గం కల్పించకపోతే ప్రమాదాలు తప్పవు" అని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇక్కడ మండలంలోని మారుమూల అటవీ ప్రాంతాల్లో అయినా అల్లం పెల్లి గ్రామంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న తో రైతుల విద్యుత్ మోటార్లతోపాటు ట్రాన్ఫుర్ లు వరద ఉధృతలకు రైతుల మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కొట్టుకుపోయాయి అల్లంపల్లి నుండి మంగళ సింగ్ తండా తదితర గోడలకు రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.

# డాక్టర్ వేణుగోపాలకృష్ణ కు ఉత్తమ ఎండీ విద్యార్థి అవార్డు



**ఖానాపూర్ ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మోస్కాపూర్ గ్రామానికి చెందిన వేణుగోపాల కృష్ణకు ఉత్తమ ఎండి విద్యార్థిగా అవార్డు పొందారు ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ప్రస్తుతం బయోకెమిస్ట్రీ విభాగంలో ఎండీ చదువుతున్నారు నిజామాబాద్ వైద్య కళాశాలలో. డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఇదివరకే ఆదిలాబాద్ జిల్లా వైద్యాధికారిగా ఖానాపూర్, ఉట్నూర్ ప్రభుత్వ సూపరింటెండెంట్ గా ఉన్నత సేవలందించి ఉత్తమ వైద్యాధికారిగా పలు జాతీయ , రాష్ట్ర,జిల్లా అవార్డులు పురస్కారాలు అందుకున్నారు కళారంగంలో సైతం డాక్టర్ వేణుగోపాలకృష్ణ నటుడిగా ,దర్శకునిగా నంది పురస్కారాలు పొందారు ఇప్పుడు వైద్య విద్యార్థి గా ఉత్తమ అవార్డు పొందటం డాక్టర్ వేణుగోపాలకృష్ణ ను పలువురు అభినదిస్తున్నారు అడిషనల్ డి ఎం ఈ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్, సూపరిండెండ్ డాక్టర్ శ్రీనివాస్ ,అడిషనల్ సూపరిండెంట్ డాక్టర్ రాములు , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమోహన్ , డాక్టర్ తిరుపతిరావు , డాక్టర్ కిషోర్ , బయోకెమిస్ట్ హెచ్ ఓ డి శ్రీమతి స్వాతి ,డాక్టర్ జైభీమ్, డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ మునవార్, డాక్టర్ చంద్రకళ ,డాక్టర్ వేణూ, మాధవి,డాక్టర్ శ్రీజ , రాజు. ఈకార్యక్రమంలో పాల్గొని డాక్టర్ వేణుగోపాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలియచేశారు.

# భారీవర్షం కారణంగా నష్టపో యిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 16, (ప్రజా జ్యోతి)**



జిల్లాలో కురిసిన భారీవర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల ఇళ్లలోకి, పంట భూము ల్లోకి నీరు చేరిందని ,ఫలితంగా పేదలు, రైతులు తీవ్రంగా నష్ట పోయారని, ఈ నష్టాన్ని అధి కారుల ద్వారా అంచనావేసి బాధితులకు వెంటనే నష్ట పరి హారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మ ల్లేష్ డిమాండ్ చేశారు. ఈ భారీ వర్షాల వల్ల రోడ్డు మా ర్గాలు చెడిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింద ని, వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేయించాలని,ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని అన్నారు. వరద బాధితులను ఆదుకొని పక్షంలో సిపిఎం ఆ ధ్వర్యంలో ఆందోళన చేపడు తామని సిపిఎం పార్టీ జిల్లా కా ర్యదర్శి దర్శనాల మల్లేష్ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# వైభవం శ్రీ అలిమేలుమంగా శ్రీనివాస కళ్యాణం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 16 ,( ప్రజాజ్యోతి ). నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలాజీ వాడలో కొలువై వున్న స్థానిక శ్రీ అలిమేలు మంగ దేవాలయంలో శ్రీ అలిమేలు మంగా శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శ్రావణ మాసం పురస్కరించుకోని ఆలయ ధర్మకర్తలు ధనానివాల పరివారం, సుదర్శన యాగ సమితి సంయుక్తంగా ఈ కళ్యాణం జరిపించారు. ఉత్సవంలో భాగంగా స్వామి వారి ఎదుర్కోలు క్రియను వీరాంజనేయ దేవస్థానం నుండి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన కోలాటలు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేద పండితులు రామకన్నన్, గోవిందుల శ్రీ నివాసా చార్యులు , తిరుమల పుణ్యాహవచనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

## కడెం ప్రాజెక్టు దగ్గర కాపాలాగా శివంగులు, ప్రాజెక్టు రహదారి మూసివేత

**ఖానాపూర్ ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ముఖ్య ప్రాజెక్టులు, ముఖ్యంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఏవైనా విపత్కర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేందుకు నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక



బృందం శివంగి పూర్తి స్థాయి సన్నద్ధతతో సిద్ధంగా శనివారం పనిలో నిమగ్నమై ఉన్నారు కొద్ది కాలం క్రితమే ఈ శివంగి బృందానికి బాసర గోదావరి నదిలో ప్రత్యేక రెస్క్యూ శిక్షణ ఇవ్వబడిందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు.అలల మధ్య, గట్టిగా కొట్టే ప్రవాహంలోను ధైర్యంగా ప్రాక్టీస్ చేశారు. తాడు విసరడం, మునిగిపోయే వారిని పైకి లాగడం, బోట్ల సహాయంతో రక్షణ చేయడం, అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించడం వంటి అంశాల్లో వారిని నిపుణులుగా తీర్చిదిద్దారు ఈ అనుభవం వల్ల శివంగి బృందం ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినా మేమున్నాం%ొ% ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాంఅని ధైర్యంగా చెబుతున్నారు. ఈ మేరకు ప్రాజెక్టు ముందు హెచ్చరిక బ్యానర్లను కట్టి ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు

### నిర్మల్ జిల్లా పలు ప్రాంతాల్లో ఎస్పీ స్వయంగా పర్యటన

వర్షాల కారణంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల స్వయంగా రంగంలోకి దిగి నిర్మల్ పట్టణ తో పాటు పలు ప్రాంతాల్లో గల సిద్దాపూర్ వాగును స్వర్ణ కుంటాల కౌట్ల ఇతరత్త నీటి పరివాహక ప్రాంతాల గ్రామాలను సందర్శించి అక్కడ గల పురాతన ఇండ్లను గుర్తించి ఆ కుటుంబాలను కాలు చేయించి గ్రామపంచాయతీలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అలాగే ఎప్పటికప్పుడు స్వర్ణ కడెం ప్రాజెక్టుల ప్రాంతాల్లో ప్రజలు పశువుల కాపరులు అటువైపుగా ఎల్లరాదని సూచనలు చేస్తూ గ్లూకోల్డ్ పెట్రో కార్ల సిబ్బందిని నిరంతరం పోలీస్ అధికారుల బృందంలో గస్తీ చేపట్టాలని ఆదేశించారు ఎస్పీ వెంట నిర్మల్ ఎస్పీ రాజేష్ మీనా పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రూరల్ కృష్ణ తోపాటు పట్టణ ఎస్సై సంజీవ్ గ్రామినా ఎస్ఐ లింబాద్రి తోపాటు సిబ్బందిని పెట్టేసుకొని ప్రమాదాలను అంచనా వేస్తున్నారు

# అధైర్య పడకండి అండగా ఉంటాం-ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**బోథ్ ఆగస్టు 16, (ప్రజా జ్యోతి)**

భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు అధైర్య పడవద్దని అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన నియోజకవర్గంలో నీ వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ లో నీట మునిగిన పలు కాలనీల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. కాలనీలోని వరద నీరు చేరిన పలు ఇళ్లలోకి వెళ్లి బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే సాయి నగర్ లోని పలు కాలనీల్లో కల్వర్టులను, రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. పోలీసులు వరద ప్రవాహాల దగ్గర ప్రహర కాస్తూ ప్రమాదాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. మండలంలోని ప్రఖ్యాత పొచ్చేర జలపాతంకు వరద ప్రవాహం పోటెత్తింది. దీంతో పర్యాటకుల సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు అటవీ శాఖ అధికారి ప్రణయ్ తెలిపారు.



# టైగర్ జోన్ ఎత్తివేత పట్ల ఎమ్మెల్యే బొజ్జును సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ కిషన్ జాదవ్

**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ నియోజకవర్గం లో గత దశాబ్దాల కాలంగా టైగర్ జోన్ పేరా మూసివేసిన రోడ్డును ఇటీవల ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఉట్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకలిసి శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ కిషన్ నాయక్ శాలువాతో సన్మానం చేసి సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు లక్షిట్టిపేట వయ దండేపల్లి జన్నారం ఉట్నూరు ఇంద్రవెల్లి వయ గుడిహత్నూర్ మీదుగా భారీ వాహనాలను అనుమతి ఇప్పిచ్చినందుకు, జన్నారం మండలంలోని రూప్ నాయక్ తండా వాసిగా



జాదవ్ రామ్ కిషన్ నాయక్ ( రిటైర్డ్ జీఎం ) సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఖానాపూర్ శాసనసభ్యులు కృషి ఫలించి, భారీ వాహనాలకు అనుమతి దొరికిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వెంట కాంగ్రెస్ నాయకులు మడావి లక్ష్మికాంతం తదితరులు ఉన్నారు.

# ఉత్తమ డి పి ఆర్ ఓ గా విష్ణువర్ధన్



**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ఉద్యోగ అధికారులకు ఇచ్చే ప్రతిభ పురస్కారాలలలో జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణు వర్ధన్కు ఉత్తమ అవార్డు లభించింది నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న విష్ణువర్ధన్ ఉత్తమ డి పి ఆర్ ఓ గా ఎంపికై 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గత సంవత్సర కాలంగా నిర్మల్ జిల్లాలో డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్ విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ పనితీరును నిర్వహించగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ డి పి ఆర్ ఓ గా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎంపిక చేశారు. ప్రశంసా పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కలెక్టర్ అభిలాష అభినవ్ కు అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్ ఫైజాన్ హైమద్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలకు డిపిఆర్ఓ విష్ణువర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ప్రశంస పత్రం అందు కోవడం పట్ల పలువురు పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంద్రవెల్లి రాధా కృష్ణ మందిరం లో వైభవంగా సాగుతున్న శివ పురాణం




**ఇంద్రవెల్లి, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో స్థానికరాధా కృష్ణ మందిరంలో శివపురా ణం వైభవంగా సాగుతోంది. శనివారం నాటికి 5వ రోజుకు చేరు కుంది.ఇంద్రవెల్లి కి చెందిన దివంగత ముస్లే వెం కట్రావు, స రస్వతిల జ్ఞాపకార్థం శివ పురా ణం కార్యక్రమం గత 5 రోజులు గా వారి ముగ్గురు కు మారులు కేశవ్ ముస్లే,రామదాసు ముస్లే, దేవీదాస్ ముస్లే ల ఆధ్వర్యంలో జరుగుతుంది. శివాజీ ఠాకూర్ బృ ం దావన్ చే నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. భక్తులు శ్రావణ మాసం కావడంతో ఈ కా ర్యక్రమానికి పెద్ద ఎత్తున జనం, భక్తులు హాజరయ్యారు. కడెం ప్రాజెక్టుకు ముప్పు లేదు.

# భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**లక్ష్మణ చాంద, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందు వలన మండల ప్రజలు అత్యవసర పరిస్థితిలో తప్ప ఇంటి నుండి బయటకు వెళ్ళవద్దని స్థానిక ఎస్సై జి. శ్రీనివాస్ అన్నారు. కరెంటు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ తీగలను తడి చేతితో సప్లై అయ్యే వస్తువులను ముట్టుకోకూడదని అన్నారు. గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉండడం వల్ల జాలర్లు చేపలు పట్టేందుకు గోదావరి తీరాన వెళ్లరాదని తెలిపారు.పనికి వెళ్లే తొందరలో నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చేసి మీ విలువైన ప్రాణాలు కోల్పోవద్దని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. పాడుబడిన ఇళ్ళలో ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లాలని కోరారు.



# షార్ట్ సర్క్యూట్ తో రెండు లక్షల మేర ఆస్తి నష్టం.

**జన్నారం,ఆగస్టు16 (ప్రజాజ్యోతి)**

శనివారం ఉదయం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని ఎనగందుల సతీష్ గౌడ్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో దట్టమైన పొగలు, మంటలు చెలరేగాయి.వెంటనే అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ రవీందర్ రెడ్డి, డిఓపి ప్రశాంత్, ఫైర్ మెన్లు మధుకర్, ఉదయ్ మరియు పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్ లు సంఘటన స్థలానికి వచ్చి మంటలను ఆర్పివేసి పెద్ద ప్రమాదం సంభవించకుండా చేశారు. తాసిల్దార్ రాజా మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు గిర్దావర్ అక్కడికి వెళ్లి పంచనామా చేసి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 2 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు.



# మండలంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం

## నిర్లక్ష్యం చేస్తోన్న విద్యుత్ శాఖ అధికారులు

**జైపూర్: ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

జైపూర్ మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా తరచూ అంతరాయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ జీవితమే కాకుండా గృహోపకరణాలు కూడా నష్టపోతున్నాయి.మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇటీవల నిర్మించిన కొత్త భవనంపై గల విద్యుత్ తీగల కారణంగానే ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ అరగంటకోసారి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, కంప్యూటర్లు వంటి పలు విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్యాలయం పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని వేరే చోటుకు మార్చాలని ఎంపీడీవో అనేకసార్లు విద్యుత్ శాఖ అధికారులను కోరినా, ఇప్పటికీ స్పందించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మా సమస్యను లైట్‌గా తీసుకుంటున్నారు. స్తంభాన్ని మార్చి ఉంటే ఇంత ఇబ్బందులు ఉండేవి కావు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి పైకప్పుపై గల ఇనుప రేకులపై విద్యుత్ తీగలు తగలడంతో మొత్తం షెడ్ విద్యుదీకృతమైంది. అదృష్టవశాత్తూ ఎవరూ ఆ ప్రదేశంలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఎవరైనా ఆ సమయంలో తాకి ఉంటే ప్రాణం పోయేది అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పట్టించుకుని కొత్త స్తంభం ఏర్పాటు చేసి, మండల కేంద్రానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# కురిసిన భారీ వర్షం వల్ల ఇబ్బం దుల్లో ఉన్న ప్రజలను ఆదుకో వాలి

## అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు స్పందించాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో కురిసిన భారీ వర్షం వల్ల నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లే ష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ వర్షం వల్ల నష్టపోయిన బా ధితులను ఆదుకునేందుకు ప్ర జాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరారు. శని వారం అదిలాబాద్ జిల్లా కేం ద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల కురిసిన భారీ వర్షం కారణంగా ముఖ్యం గా లోతట్టు ప్రాంతాలన్నీ జల మయమై బిక్కుబిక్కుమంటూ నిరాశ్రయులైన ప్రజలకు ధైర్యా న్నిస్తూ ఆత్మస్థైర్యంతో పాటు, ప్రభుత్వపరంగా తక్షణసాయం అందించాలని, అలాగే ఈ క్లిష్ట పరిస్థితులలో వరద ఉధృతికి నష్టపోయి ఇబ్బందులు పాలైన దళిత, గిరిజన వాడల్లో జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యటించి సహాయాన్ని అందించాలని కో రారు. వరద బాధితులకు జిల్లా స్థాయి అధికార యంత్రాంగం, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయం అందించాల ని ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞ ప్తి చేస్తున్నామన్నారు.



# గౌడ కంఠం రక్షణ కవచం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి,గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ. .

తాండూర్ ఆగస్టు 16( ప్రజా జ్యోతి)



తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ నిర్వహిస్తున్న గౌడ కంఠం రక్షణ కవచం బెల్లంపల్లి నియోజకవర్గం తాళ్ల గురజాల గ్రామంలో యంత్రంపై అవగాహన బెల్లంపల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వాళ్లు 22 09 2024 ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నందున కృతజ్ఞతలు తాండూరు మండలంలోని,భీమిని మండలంలోనిబెల్లంపల్లి మండలంలోని, కాసిపేట మండలంలోని గీత కార్మికుల పాల్గొని విజయవంతం చేయగలరని మనవి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ. .

# వరద ఉధృతి కల్వర్టులను పరిశీలించిన తాండూర్ ఎస్సైకిరణ్ కుమార్. .

తాండూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగాప్రవహిస్తున్న ప్రాంతాలను శనివారం రోజున తాండూర్



ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు.అచలపూర్ గ్రామంలో భావ%శీ%డ్ల పెల్లి నరేష్ ఇంట్లోకి వరద నీరు చేరిన దృశ్యాన్ని చూసి సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భారే పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రహరీ గోడా వరద నీటికి



కొంతమేర పాక్షికంగా కూలిపోవడం జరిగిందన్నారు. గజ్జల పల్లి రేచిని బారేపల్లి గ్రామాల మధ్య గల కల్వర్టుల వద్ద భారీ వర్షాలకు అధిక నీటితో పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అటువైపు వెళ్లే ప్రయాణికులు వరద నీటి ఉధృతం తగ్గిన తర్వాత వెళ్లాలని ఎస్ఐ సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రజలు 100 నెంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందిస్తే తాము వెంటనే ఆ ప్రదేశానికి చేరుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల రక్షణ కొరకు రాత్రింబవళు అనే తేడా లేకుండా తాము ఎల్లవేళలా సహాయ సహకారాలను అందించడంలో ముందుంటామని ఎస్సై తెలిపారు.



# హిందూ బంధువులందరం మన సంస్కృతి సాంప్రదాయాలను , సనాత ధర్మం గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలి

## హిందూ ఉత్సవ సమితి, మంచిర్యాల అధ్యక్షుడు డాక్టర్ చుంచు కిరణ్



మంచిర్యాల, 16, ఆగస్టు, ( ప్రజాజ్యోతి ):

హిందూ బంధువులందరం ఏకమై మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవాలని, మన సనాత ధర్మం గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలని హిందూ ఉత్సవ సమితి, మంచిర్యాల నూతన అధ్యక్షుడు కిరణ్ అన్నారు. మంచిర్యాల పట్టణం ఖండేల్వాల్ భవన్లో శనివారం హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు . హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గోనే శ్యాంసుందర్రావు, అధ్యక్షుడిగా డాక్టర్ రాజ్ కిరణ్ , ప్రధాన కార్యదర్శిగా కర్ర కంటి రవీందర్ గారు, కోశాధికారి ముస్త్యాల కృష్ణ లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం ఖండేల్వాల్ భవన్లో ఉత్సవ కమిటీ నిర్మాణం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గత 40 సంవ త్సరాల నుంచి మంచిర్యాలలో జరిగే వినాయక నవరాత్రులు, నిమజ్జన ఏర్పాట్ల కోసం ఈ ఉత్సవ సమితి కృషి చేస్తుందన్నారు. వినాయక మండపాల నిర్వాహకులతో ఈ నెల 19న అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి చౌరస్తా గల స్నేహ ఇన్ కన్వెన్షన్ లో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మంచిర్యాల మండపాల నిర్వహకులు తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి నాయకులు తీర్మానించారు. ఇక కమిటీ ఉపాధ్యక్షులుగా బైరవిష్ణు ,బోయిని హరికృష్ణ, పూదరి ప్రభాకర్, తూముల వెంకటేష్, గాదే సత్యం, నీలి శ్రీనివాస్, కార్యదర్శులుగా కర్రు శంకర్, తన్నీరు మధు, పి వెంకట్ రెడ్డి, కే బద్రి నారాయణ, భరత్ లడ్డా, ఎం ప్రతాప్, బండి మల్లికార్జున్, వై శ్రీధర్, కే సంజీవ్, బి శ్రీధర్, బి రాజమౌళి, రవీందర్, ఎన్ బోస్ లు, గౌరవ సలహాదారులుగా చందాకిరణ్, రజనీస్ జైన్ , తిరుపతి, కె భాస్కర్ రెడ్డి, ఏ కిషన్ రావు, సలహాదారులుగా విశ్వేశ్వర శర్మ, రమేష్ యాదవ్, పిల్లి రవి, డి మల్లేష్, న్యాయ సలహాదారులుగా బండవరం జగన్, దేగ రవీందర్, గోలి తిరుపతిలు, సోషల్ మీడియా కన్వీనర్ గా ఓ తిరుపతి రెడ్డి ,మీడియా కన్వీనర్ గా ఉదారి చంద్రమోహన్ గౌడ్, ప్రచార కార్యదర్శులుగా టి అభి, అరుణ్, శివ, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, తేజ, అజయ్, రాజేందర్, మహేందర్, నవీన్, సందీప్ రావ్ లను ఎన్నుకున్నారు.

# రోటిగూడ లో లెవల్ వంతెన ను పరిశీలించిన అధికారులు.

జన్నారం,ఆగస్టు16(ప్రజాజ్యోతి)

శనివారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రోటీ గూడ గ్రామానికి వెళ్లే రహదారి మధ్య లో ఉన్న లో లెవల్ వంతెన పై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న లక్సెటిపేట సిఐ రమణమూర్తి ఎస్సై గొల్లపల్లి అనూష మరియు తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లు వేరువేరుగా వెళ్లి వంతెనను పరిశీలించారు. కృష్ణాష్టమి సందర్భంగా రోటి గూడ గీతా మందిర్ దర్శనానికి వచ్చిన వాళ్లు వంతెన పై నుండి నీరు ప్రవహిస్తుండడంతో గీతా మందిర్ కు వెళ్లడానికి వీలు లేకుండా ఉండడంతో నిరాశతో వెను తిరిగి వెళ్లిపోయారు. గ్రామస్తులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వంతెన పై నుండి ప్రజలు వెళ్లకుండా వంతెన కు ఇరువైపులా అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వర్షాకాలం వచ్చిందంటే లో లెవెల్ వంతెన పై నుండి నీరు ప్రవహించి రాకపోకలకు ఎన్నో సంవత రాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, ఇక్కడ బ్రిడ్జ్ నిర్మాణం అయ్యేది ఎప్పుడో, మా కష్టాలు తీరేదెప్పుడో అని గ్రామస్తులు వాపోతున్నారు.



# మాదారంలో మస్త్ మజా.... హాయి హాయిగా హుషారుగా ఉత్సాహంగా పాల్గొన్న మహిళ మణులు. . .

తాండూర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)



తాండూర్ మండలం సింగరేణి ప్రాంతమైన మాదారం టౌన్షిప్ లో నీ సింగరేణి కమ్యూనిటీ హాల్లో శనివారం రోజున దూరదర్శన్( డిడి యాదగిరి) వారి ఆధ్వర్యంలో మస్త్ మజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలకు ఆటలు, పాటలు, నృత్యాలు కోలాటాలు తదితర పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్షిప్ లోని మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఎంజాయ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రొడ్యూసర్ గీత ,ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీనివాస్, జె ఎస్ కుమారి ,యాంకర్ వినీల్, ఆడియో కృష్ణమూర్తి, జయప్రసాద్ ,కెమెరామెన్లు వంశీకృష్ణ ,ఉదయ్ ,అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాలలో భారీ వర్షాల కారణంగా బారీగా ఉప్పొంగి పొర్లుతున్న రాళ్లవాగు

### పరేషాన్ లో స్థానిక కాలనీల వాసులు





**మంచిర్యాల, 16, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మంచిర్యాలలో భారీ వర్షాల కారణంగా రాళ్లవాగు బారీగా ఉప్పొంగి పొర్లుతున్న కారణంగా ఎన్ టి ఆర్ నగర్ లో శనివారం ఉదయం బిజెపి పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ తో పాటు సందర్శించి వారి గురించి బాగోగులు అడిగి తెలుసుకోవడం జరిగింది. భారీ వర్షాలు కురావడం తో అక్కడి ప్రజా ఇళ్ళలోకి నీరు వచ్చి చేరడం తో సామానులు ఎక్కడ సర్ది పెట్టుకొవాలో తెలియక అక్కడి ఇండ్ల వాసులు పరేషాన్ అయ్యారు . ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుని బిక్కు బిక్కు మంటున్నారు .ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ, పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తు వారికి భారోశా కలిపించారు . ఇరిగేషన్, రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ అప్రమస్త పరచాలని అయన కోరారు.

# మంచిర్యాల జిల్లా లో కుండ పోత వర్షాలు, జన జీవనం అస్తవ్యస్తం

### ముంపుకు గురి అయిన లోతట్టు ప్రాంతాలు

### జిల్లాలోని కోటపల్లి మండలం లో అత్యధికంగా 158.6 మిమి వర్షపాతం నమోదు





**మంచిర్యాల, 16, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

వాతావరణ శాఖ తెలిపిన విధంగానే మంచిర్యాల జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. ఈ జిల్లాకు కూడా వాతావరణ శాఖ రెడ్ అల్లర్ట్ జారీ చేసింది. మంచిర్యాల బెల్లంపల్లి ,తాండూరు, భీమేని, కన్నెపెల్లి, చెన్నూర్ ప్రాంతాల్లో రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి ఆయా పల్లె ప్రాంతాల్లో పంటలు మునిగిపోయాయి. దాంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలో గల ఉపరి తల గనుల్లో భారీగా నీరు రావడం బొగ్గు ఉత్పత్తి నిలిచి పోయింది సింగరేణి సంస్థకు కోట్ల రూపయల నష్టం చేకూరిందని చెప్పవచ్చు. ఇక మంచిర్యాలలో కురిసిన భారీ వర్షంతో ప్రజాజీవనం అస్తవ్యస్యం అయింది. లో తట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి . మంచిర్యాల పట్టణ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి నుంచి పడుతున్న వర్షం బీభత్సాన్ని సృష్టించింది. ఉరుములు మెరుపులతో భారీ వర్షం పడింది. దాంతో మంచిర్యాల పట్టణంలోని ముంపుకు గురి అయ్యే ఎన్టీఆర్ నగర్ తో పాటు ఇతర ప్రాంతాల్లో ఇళ్లలోకి వాన నీరు రావడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు . ఇక పల్లె ప్రాంతాల్లో రోడ్లమీద పెద్ద ఎత్తున నీరూపాయించడంతో గ్రామాలకు గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. పంట పొలాల ముంపు గురయ్యాయి. ఇన్నాళ్లు వాన రాలేదని అనుకున్న రైతులు ఒకేసారి భారీ ఎత్తున వర్షం రావడంతో తాము వేసుకున్న వరి పంటలు మునగలనుతో లబో దిబో మంటున్నారు. కడెం ప్రాజెక్టు కు వరద నీరు భారీగా వస్తుండడంతో గేట్లను ఎత్తివేశారు దాంతో మంచిరాయల లోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు రావడం మొదలైంది. దాంతో సంబంధిత అధికారులు అప్రృతమై తగు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులు గేట్లు కూడా ఎత్తి నీటిని కిందిక వదిలే అవకాశం ఉన్నది . భారీ వర్షాల దృష్ట్యా ఎవరు కూడా ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ప్రసార మాధ్యమాల ద్వారా, పల్లెల్లో డప్పుల ద్వారా చాటింపు వేస్తున్నారు. ఇక నేటి వర్షపాతం వివరాలను అధికారులు తెలిపారు. ఒకసారి మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో శనివారం కురిసిన వర్షపాతం గమనిస్తే, కోటపల్లి మండలం లో అత్యధిక శాతం వర్షపాతం నమోదయింది. 158.6 మిమి వర్షం కురిసింది. ఇక అలాగే వేమనపల్లి మండలంలో 110.6, చెన్నూరు లో 88. 0, లక్షట్టిపేటలో 78.4, కాసి పేట మండలంలో 77.4 మిమి, వర్షపాతం నమోదయినట్లు తెలిపారు. అదేవిధంగా నిన్నెల్ మండలంలో 68.8, భీమారంలో 56.2, జన్నారంలో 57.6, బెల్లంపల్లిలో 47.2, మందమర్రిలో 58.2, మంచిర్యాలలో 42.6, నస్పూర్ లో 46.2, జైపూర్ లో 69.4, దండేపల్లి లో 26.4, హాజీపూర్ లో 42.8, తాండూరులో 17.2, భీమిని లో 10.4, కన్నెపల్లిలో 27.6 మిమి. వర్షపాతం నమోదయింది. ఓవరాల్ గా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 60.2 మిమి వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు.

# రెండు సెల్ ఫోన్ల అప్పగింత..........



**.వాంకిడి, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండలంలోని కిరిడి గ్రామానికి చెందిన సండే భీంరావ్ ఐక్యూ మొబైల్ ,వడ్డే మధు ఐక్యూ 29 మీ మొబైల్ పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితు లా కి రెండు సెల్ ఫోన్లు అప్పగించరు.. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. మరియు ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీామ్ ను అభినందించినారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులుగా కిరిమిళ్ళ వినోద్ ఎన్నిక

**వాంకిడి, ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తెలంగాణ జాగృతి సంస్థా గత నిర్వహణలో భాగంగా జిల్లా అధ్యక్షుల ఎన్నిక జరిగిందని జాగృతి ఆర్గనైజింగ్ సెక్రటరీ దూకుంట్ల నరేష్ ప్రజాపతి తెలిపారు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జాగృతి అధ్యక్షులుగా కిరిమిళ్ళ వినోద్ ఎన్నికైనరని తెలిపారు, నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వినోద్ మాట్లాడుతూ ,తనపై నమ్మకం ఉంచి, తాను పది సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి , తనకు జిల్లా అధ్యక్షులుగా నియమించిన కల్వకుంట్ల కవితకు రుణపడి ఉంటానని అన్నారు, అదేవిధంగా సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు..



# హనుమాన్ ఆలయంలో అన్నదానం కార్యక్రమం

**వాంకిడి, ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల లో గల హనుమాన్ ఆలయంలో శుక్రవారం రోజు మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో ఎక్కహం మొదలుపెట్టి శనివారం 24 గంటల వరకు నిరంతరంగా సాగిన భజన అనంతరం గ్రామస్తులందరూ కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, అదేవిధంగా శనివారం రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి కావడంతో ఆలయంలో భక్తులతో కిటకిట లాడింది, జన్మాష్టమి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు, ఫల రసాలతో అభిషేకలు గావించారు, ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొట్నకే వెంకట్రావు, గ్రామ పటేల్ కొట్నకే దేవరావు, కొట్నకే నేపాజీ, పెట్కర్ వినోద్, బోయిరే ప్రకాష్, బెండర కృష్ణ, వడై దుర్గాజీ, లోబడే బాబురావు, కుర్ర పోచన్న, డోకే మారుతి, బోయిర బిజ్జు, లోబడే గణపతి పెట్టు కోరు సతీష్, దీకొండ మహేష్,, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## ....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**





జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల సూచన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 9, 12, 13 వార్డులలో పర్యటించి వార్డులలో చేరిన వర్షపు నీటి స్థితిని పరిశీలించి కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు నీటి నిల్వ పరిస్థితిని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మంచిర్యాల జిల్లాలో శనివారం రోజున రెడ్ అలర్ట్, ఆదివారం రోజున ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలలో నీటి నిలువలు లేకుండా తొలగించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించి ప్రజల తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు నీటి ప్రవాహం తగ్గిన తర్వాత చేపట్టి పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎదులబంధం గ్రామపంచాయతీలో తుంతుంగ వాగు సమీపంలో గల చెరువు పక్కన పాక్షికంగా దెబ్బతిన్న ఆర్ %ఒ% బి రోడ్డును మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి నీళ్లు తగ్గిన తరువాత పైపులు వేసి తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం, ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. వర్షాలు ఆగిన తర్వాత దెబ్బతిన్న రోడ్డు ప్రాంతంలో కల్వర్టు మంజూరు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన ఇద్దరిపై కేసు నమోదు.

**జన్నారం,ఆగస్టు16(ప్రజాజ్యోతి)**

కులం పేరుతో దూషించిన ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు ఆమె తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన రామటంకి శ్రీనివాస్ కు జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులో ఆయన భార్యపై 158/4 సర్వే నెంబర్ లో ఒక ఎకరం భూమి పట్టా కలిగి ఉన్నాడు. ఇట్టి భూమిని అదే గ్రామానికి చెందిన బాల్త రాజమౌళి, బాల్త భూమక్క లు వారికి తెలియకుండా ట్రాక్టర్ తో దున్నించినారని, కోర్టులో కేసులు కూడా నడిచాయని తెలిపారు. ఈనెల 13న రామ టెంకి శ్రీనివాస్ అతని తండ్రి వారి భూమి వద్ద నుండి తిరిగి వస్తుండగా బాల్క రాజమౌళి, భూమక్కలు ఎవారి బంధువుల అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నాడని, అట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని వారిద్దరిని కులం



పేరుతో దూషించడమే కాకుండా బూతులు తిట్టి మీకు ఇక్కడ భూమి లేదంటూ దూషించారని రామటంకి శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు

# భారీ వర్షాల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను పరిశీలించిన మంచిర్యాల డిసిపి

**మంచిర్యాల, 16, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను శనివారం సందర్శించారు మంచిర్యాల రాళ్లవాగు, మంచిర్యాల, లక్సెట్టిపేట్ పరిధిలోనీ గ్రామాలు గంపలపల్లి, కొమ్ముగూడెం, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భం గా డీసీపీ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖల తో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. డిసిపి వెంట మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టి పేట్ సిఐ రమణమూర్తి , ఎస్ఐ సురేష్ లు కూడా ఉన్నారు.



# వాంకిడి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాంకిడి,ఆగస్టు 16(ప్రజాజ్యోతి )**

రాష్ట్రవ్యాప్తంగా 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునులే నారాయణ అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దన్నారు..రాబోయే 2 రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని,సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమం మాజీ ఉప సర్పంచ్ పేంటు, శివాజీ, ధర్మ . పాల్గొన్నారు



## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత పరిస్థితులను పరిశీలించిన మంచిర్యాల డిసిపి



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 16 ప్రజా జ్యోతి**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ గారు స్థానిక పోలీస్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు రాళ్లవాగు, మంచిర్యాల, లక్సెట్టిపేట్ పరిధిలోనీ గ్రామాలు గంపలపల్లి, కొమ్ముగూడెం, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు మరియు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

డీసీపీ మాట్లాడుతూ .. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు.డిసిపి వెంట మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టి పేట్ సిఐ రమణమూర్తి , ఎస్ఐ సురేష్

## ఏండ్లనాటి దైవాను వృక్షంలో కొలువుదీరిన హనుమాన్ విగ్రహం వద్ద భక్తిశ్రద్ధలతో ఎక్కహం భజన

**ఆసిఫాబాద్: (ప్రజాజ్యోతి) ఆగస్టు16**

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండిలో శ్రావణ మాస నెలలో గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామ శివారులోని చరిత్ర కలిగిన ఏండ్ల నాటి దైవాను వృక్షంలో వెలసిన హనుమాన్ విగ్రహానికి పూజలు చేసి, మొక్కులు చెల్లించారు.. గ్రామస్థులు అందరూ కలిసి శుక్రవారం ఎక్కహం భజనను మొదలుకుని శనివారం కార్యక్రమాన్ని అత్యంత ఉపవాస భక్తిశ్రద్ధలతో జెండాను ఎగురవేశారు, ముగించారు. తరువాత కాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పటేల్ మెంఘజి మాట్లాడుతూ.. అత్యంత పవిత్ర మైన శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఏటా గ్రామ శివారులోని కొలువుదీరిన ఏండ్ల నాటి దైవాను వృక్షం వద్ద హనుమాన్ విగ్రహానికి కొటొక్క మొక్కులతో ఊరంతా చల్లగా ఉండాలని, రెండురోజుల పాటుగా ఈ ఎక్కహం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులందరూ క్షేమంగా ఉండాలని ఎక్కాహం భజన ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.దీంతో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. అనంతరం గ్రామంలో అన్నదాన ఏర్పాటు చేశారు. గ్రామస్థులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## 30 ఏళ్లుగా వంతెనను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం

### వంతెన నిర్మాణానికి మోక్షం ఇంకెప్పుడు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్



**(ప్రజాజ్యోతి) ఆసిఫాబాద్, ఆగస్టు16**

ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని అనర్పల్లి వాగుపై వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు.ఆయన మాట్లాడుతూ..శనివారం కురిసిన భారీ వర్షాలకు అనర్పల్లి వాగు ఎన్నడూ లేనంత ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. వాగుపై వంతెన మంజూరై పదేళ్లు గడుస్తున్న నేటి వరకు పూర్తి కాలేదని తెలిపారు. కరంజివాడ, అందుగుడ, బోరిలాల్ గూడా, జనకాపూర్, అంతాపూర్, ఇంద్రానగర్, దుర్బపటార్, శంకర్ లోద్ది గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని,వాపోయారు. వంతెన నిర్మించే గుత్తేదారు నాలుగేళ్లుగా పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు చొరవ తీసుకోవడం లేదని ఆరోపించారు. 30 ఏళ్లుగా వంతెనను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న గిరిజనులమైన మమ్ములను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ గ్రామస్తులతో కలిసి అనార్పల్లి వాగు ప్రవాహాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో వెంకట్రావు, రాథోడ్ ధరమ్ సింగ్, చవాన్ కిషన్, రాథోడ్ కైలాస్, బోల్కే ప్రకాష్, ముక్కాడే ఆనంద్ రావు, ఇంద్రు, సిందే గజానంద్, జ్ఞానేశ్వర్, కుంరం శివరాం.తదితరులున్నారు.

## ఉట్టి కొట్టారు బహుమతి గెలిచారు....



**వాంకిడి,ఆగస్టు 16( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యువకులు ఎంత ఆసక్తితో ఉట్టి కార్యక్రమములో పాల్గొన్నారు, మండల కేంద్రానికి చెందిన లోకండే రాజేందర్ రెండో రౌండ్లో ఉట్టి పగలగొట్టి బహుమతి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వేషధారణలతో చిన్నారులను ముద్దాడేలా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

**ఆసిఫాబాద్ (ప్రజాజ్యోతి) ఆగస్టు16**

శ్రీకృష్ణజన్మాష్టమి పండుగను పురస్కరించుకొని, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా, చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికలుగా వేషధారణలు ధరించి ప్రజలందరినీ ఆకట్టుకున్నారు.ఉట్టి కొట్టే కార్యక్రమాలు జిల్లాలో ఉత్సాహంగా మార్మోగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ వేడుకలు జిల్లా ప్రజలను మైమరిపించాయి. కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి పండుగ సందడిగా సాగింది. గ్రామానికి చెందిన చిన్నారులు అనిరుద్, ఆదిత్య వర్మలు కృష్ణుడు, బలరాముల వేషధారణలో గ్రామప్రజల మన్ననలు అందుకున్నారు.ఈ రోజుల్లో ఇలాంటి పండుగలు పాత సంస్కృతిని గుర్తు చేస్తాయని, పిల్లలు దేవతల వేషధారణలో కనిపించడం తల్లిదండ్రుల మనసుకు ఎంతో ఆనందం ఇస్తుందని,తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులు వేషధారణను అలంకరించుకుని మురిసిపోయారు. భవిష్యత్తులో దేవుని ఆశీస్సులు ఎదిగే చిన్నారులకు కలగాలని పలువురు ప్రజలు ఆకాంక్షించారు.



## ప్రమాదకరమైనా స్పందించరేం..

**శివకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**



**చెన్నూరు ఆగస్టు 16(ప్రజాజ్యోతి)**

పల్లె ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్కలేకుండా పోయిందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని అక్కెపల్లి గ్రామం నుండి ప్రవహించే పాలవాగు బ్రిడ్జి రాత్రివేళ సగానికి పైగా కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, బ్రిడ్జి కూలి దాదాపు 15గంటలు గడుస్తున్నా అధికారులు సహాయక చర్యలు చేపట్టకపోగా, గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటుతున్నారని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని, ఇప్పటికైనా దెబ్బతిన్న బ్రిడ్జి వద్ద అధికారులు సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని శివకృష్ణ డిమాండ్ చేశారు.

### సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్ పై సమావేశం

**పాల్గొన్న సీఎం డి ఎన్ బలరాం**



మంచిర్యాల, 16, ఆగస్టు ( ప్రజా జ్యోతి ): కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలో శనివారం సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్ - ఎన్. ఇ, సిపిఆర్ఎంఎస్- ఈ, గ్రాడ్యుటీ ట్రస్టు, ఏడీసీపీఎస్ ట్రస్టుల బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కాంగ్రెస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం బలరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ముందుగా గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల ఆడిట్ నివేదికను ప్రవేశపెట్టి ఆమోదించారు. అనంతరం ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం ( సిపిఆర్ఎంఎస్ ) అంశంపై సమీక్షను నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు మారిన ట్రస్ట్ సభ్యుల స్థానంలో కొత్త సభ్యులను ఆమోదించిన తర్వాత సిపిఆర్ఎంఎస్- ఎన్ ఈ కు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి తగు నిర్ణయాలను తీసుకున్నారు.

# దగ్గరుండి ప్రాణాలను రక్షించి...ఆరుగురుని సురక్షితంగా రక్షించిన జిల్లా యంత్రాంగం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సురక్షితంగా బాధితులని రక్షిం చిన డిడిఆర్ఎఫ్ బృందం**





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 16, (ప్రజా జ్యోతి)**

శనివారం ఉదయం నుండి ఎ డతెరిపి లేకుండా కురిసిన భా రీ వర్షం కారణంగా గుడిహ త్నూర్ మండలం సీతాగొంది గ్రామం జాతీయ రహదారి వద్ద ఓ ఇంటి లో ఉదయం నుండి గాయక్వాడ్ గణేష్ కుటుంబం లోని సభ్యులు ఆరుగురు (ము గ్గురు ఆడవారు, ఇద్దరు మగ వారు, ఒక పిల్లవాడు) చిక్కు కోవడంతో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఘటన స్థలానికి చేరుకొని డి డిఆర్ఎఫ్ బృందాలను పిలిపిం చి రెస్క్యూ బృందంచే చిక్కుకు న్న బాధితులను సురక్షితంగా బయటకు తీశారు.వారిని వారి కుటుంబ సభ్యులకుఆదిలాబా ద్ కి సురక్షితంగా తరలించేఏ ర్పాటు చేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఆగష్టు 16**

బజార్హత్నూర్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం అనంతరం శోభాయాత్ర నిర్వహించారు.

ఈ శోభాయాత్రలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి శోభాయాత్ర అనేది జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించే ఒక సాంప్రదాయ ఊరేగింపు. ఈ ఊరేగింపులో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఊరేగించారు. భక్తులు శ్రీకృష్ణుడి జై కొడుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు సాంప్రదాయాన్ని అనుసరించి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో యాదవ్ సంఘం సభ్యులు మరియు గ్రామ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# భారీ వర్షాల కారణంగా ఇండ్లలో చేరిన వరద నీళ్లు

**భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పలు గ్రామాలు పరిశీలించిన మండల తాసిల్దార్ . ఎంపీఓ. గిర్దవార్.**

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగష్టు 16**

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో భారీ వర్షాల కారణంగా ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో నీట మునిగిన ఇండ్లను సందర్శించి న మండల తాసిల్దార్ పలు గ్రామాలు. శంభో గూడా. ఆశ్రమ పాఠశాల. మరియు హాస్టల్. జల్లు గూడ. చింతల్ సాంగీ. బజార్హత్నూర్. దేగమా గ్రామాలను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ. ఎలాంటి ఆపదలు వచ్చినా మాకు తెలియజేయండి భారీ వర్షం ఉన్నందువలన జాగ్రత్త పడండి వర్షపు నీరు ఎక్కువగా వస్తే ఎక్కడైనా దగ్గర్లో మందిరాలు కానీ స్కూలు గాని సురక్షిత ప్రాంతానికి వెళ్ళండి పిల్లలను ఎక్కువగా పారుతున్న



డ్రైనేజీల వద్దకు వాగుల వద్దకు పంపకండి జాగ్రత్తగా చూసుకోండి అత్యవసర పరిస్థితిలో తప్ప ఇంటి నుండి బయటకు వెళ్ళదు ఎలాంటి ఆపదలు వచ్చిన ప్రభుత్వ అధికారులకు పోలీస్ అధికారులకు తెలియజేయండి అని అన్నారు

# జిల్లాలో భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల శ్రీ కృష్ణ, గోపిక వేషదారణలు**

**వాడవాడలా మారుమోగిన జై కృష్ణ జై జై కృష్ణ నినాదాలు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 16 ,( ప్రజాజ్యోతి ).**





నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాలలో గృహాలలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కృష్ణాష్టమి ( శ్రీకృష్ణ జయంతి ) సందర్భంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని జయంతి వేడుకలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ రాధాకృష్ణ దేవాలయం మరియు శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో భక్తులు అత్యధికంగా శ్రీకృష్ణుని దర్శించుకుని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో జై కృష్ణ జై జై కృష్ణ అంటూ భక్తులు నినాదాలు చేశారు. అంతేకాకుండా ప్రధాన కూడళ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. రాధాకృష్ణులు శ్రీకృష్ణుని చిన్ననాటి ఘట్టాలను చూపించే బొమ్మల కొలువులు పలువురిని ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా చిన్నారులు శ్రీకృష్ణ గోపికల వేషధారణలలో ప్రదర్శించిన ప్రదర్శనలు అందరినీ మైమరిపించాయి. భాగవతంలోని పలు కృష్ణ ఘట్టాలను చిన్నారులు చక్కగా ప్రదర్శించారు చిన్నారి ఇందుర్తి శ్రీద్యుతి వేసిన గోపికమ్మ వేషధారణలో కృష్ణుని పూజించిన తీరు పలువురిని మంత్రముగ్ధులను చేశాయి అలాగే భక్తులకు ఆయా



దేవాలయ కమిటీలు చక్కటి ఏర్పాట్లను చేసి ఇలాంటి ఇబ్బందులు కాకుండా చూసుకున్నారు ఎడతెరిపి లేకుండా కురిసే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కృష్ణునిపై భక్తితో కృష్ణాష్టమి వేడుకలకు అధికంగా భక్తులు రావడం అందరిని ఆనందింపజేసింది.

ఈ సందర్భంగా నిర్మల్ డిడి ఎన్ అధ్యక్షులు ,ప్రియదర్శిని నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు పట్వారి గోపాలకృష్ణ జ్యోషి మాట్లాడుతూ శ్రీకృష్ణుని గురించి అన్ని విషయాలు తెలుసుకోవడం వలన ఈ పండగ కళ మరింత పెరుగుతుందన్నారు. శ్రీకృష్ణుడు తన అవతారంలో ఒక స్నేహితునిగా , మార్గదర్శిగా , తత్వవేత్తగా , భారత సంస్కృతిని మన జీవితాలను ప్రభావితం చేశారని ఆయన అన్నారు. అల్లరి కృష్ణుడు, కొంటె కృష్ణుడు , వెన్నదొంగ , వెన్న గోపాలుడు అని పలు రకాల పేర్లతో మనం పిలుస్తూ ఉంటామని కానీ కృష్ణుడు తన చేష్టలతో అందరి మనసులను దోచుకున్నాడని శ్రీకృష్ణుని బాల్య చేష్టలను గోపాలకృష్ణ జ్యోషి గుర్తు చేశారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కృష్ణ భగవానుని అనుగ్రహాన్ని పొందారు.

# పల్లె పంటల పండుగ

**-పచ్చని పంటలను ఆరాధించే పండుగ తీజ్**

**-పంట మొలకలను దైవాలుగా భావించే పండుగ**

**బోథ్, ఆగష్టు 16 (ప్రజా జ్యోతి)**

సోనాల మండలం లోని సంపత్ నాయక్ తండ గ్రామం లో తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక బుట్టల్లో పెంచిన గోధుమ పైరు బుట్టలకు చివరి రోజు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పంటలు బాగా పండాలని అందరిని చల్లగా చూడాలని సేవాలాల్ మహరాజ్, జగదాంబ అమ్మవారిని వేడుకున్నారు. ఉపవాసాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు, యువతీ యువకులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల బంజారా లైవ్ అధ్యక్షుడు జాదవ్ కృష్ణ, బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు రాథోడ్ ప్రదీప్, మాజీ సర్పంచ్ రాథోడ్ సకారం, రాథోడ్ దిలీప్, రాథోడ్ గోపాల్ నాయక్, పెద్దలు యువతులు పాల్గొన్నారు



# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మళ్లీ భారీ వర్షం

**ఉప్పొంగి పారిన వాగులు**

**జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు**

**ఇళ్లలోకి చేరిన వరద నీరు**

**వరదలకు నిండి ప్రమాద స్థా యికి చేరిన చెరువులు- ప్రాజె క్టులు**

**పలు చోట్ల తెగిన వంతెనలు, రోడ్లు, చెరువులు**

**స్థంబించిన జనజీవనం, రాక పోకలు**

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా మరోసారి ఉ లి క్కిపడింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కు రు స్తున్న వర్షం మధ్య మధ్యలో తేలికగా కురుస్తూనే ఒక్కోసారి గా దంచి కొడుతోంది.గతవారం రోజులుగా ఆదిలాబాద్ జిల్లా లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. ఎటు చూసినా జనం స్తంభించిపో యింది. మళ్లీ రెండు రోజులు తేలికపాటి గా కురిసి వర్షం బు ధవారం రాత్రి నుంచి శు క్ర వా రం ఉదయం వరకు దంచి కొ ట్టింది. దీంతో పలు చోట్ల కల్వ ర్టులు, వంతెనలు, రోడ్లు, తెగి కొట్టుకు పోయాయి. జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలకు వి ద్యుత్ సరఫరా నిలిచిపోయిం ది. అనేక గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలు విరి గిపడినట్లు సమాచారం. దీంతో విద్యుత్ సరఫరాల కూడా తీవ్రతరాయం ఏర్పడినట్లు తె లుస్తోంది. వేలాది ఎకరాల్లో పంట పొలాలు కొట్టుకుపోయా యి. అనేక చోట్ల పంటలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతా లు పూర్తిగా జల మయ మ య్యాయి. జనజీవనం పూర్తిగా స్తంభించింది. అనేక గ్రామీణ ప్రాంతాల లో



వరదలుబీభత్సం సృష్టించాయి. వాగులు, వంక లు ఉప్పొంగి పొరిలిపారాయి. తలమడుగు మండలం కోడద్, హస్నాపూర్ గ్రామాల మధ్య ఉ న్న ప్రధాన రహదారి పై నుండి వాగు ఉప్పొంగి పారడంతో రా కపోకలు పూర్తిగా స్తంభించిపో యాయి. దీంతో పాటుగా ఇచ్చోడ, సిరికొండ, బజార్ హ త్నూర్, బోథ్ నేరడిగొండ, గుడి హత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూ ర్, తాంసి , జైనూర్, ఉట్నూర్, జైనథ్, తలమడుగు, మండ లాల్లో, నిర్మల్, ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలో కూడా వాగులు ఉప్పొంగి పారడంతో ఆ గ్రామాలకు రాకపోకలు ని లి చిపోయాయి. కల్వర్టుల పై నుంచి వరద నీరు ఉప్పొంగిపా రింది. ఈ ప్రాంతల కు కూడా రాకపోకలు కొద్దిసేపు నిలిచిపో యాయి. వర్షాలు పడుతున్న దృష్ట్యా ప్రజలు, అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉండా ల ని జిల్లా కలెక్టర్ తో పాటు ఉ న్నతాధికా రులు స్థానిక ప్రజల ను, అధికారులను అప్రమత్తం చేసినప్పటికీ స్థానిక అధికారు ల నిర్లక్ష్యం, అసమర్ధ వల్ల అనే క చోట్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేక పోవడం వల్ల అపా ర నష్టం సంభవించింది. లోత ట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బి క్కుమంటూ కాలం గడిపుతు న్నారు. తెల్లవారుజామునుంచే ఇళ్లల్లోకి నీరు చేరడం వల్ల సరు కులన్నీ నీటికి తడిసి ముద్ద య్యాయి. తినడానికి తిండి లే క, వండుకోడానికి సామాగ్రి లేక ఎందరో మంది రోడ్డున పడ్డా రు. లోతట్టు ప్రాంతాల్లోని గ్రామీ ణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ఆదిలాబాద్ జి ల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ని సుభాష్ నగర్, ఎస్సీ కాలనీ లు పూర్తిగా నీట మునిగాయి. ఆ గ్రామల సమీపం నుంచి ఇ చ్చోడ లో అంతర్గత రోడ్డు కొ ద్దిగా ఎత్తుగా నిర్మించడం వల్ల, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడం వల్ల ఈ సంవత్సరం ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద ఉధృతికి ఆ కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొన్నారు. కొత్తగా నిర్మించి న రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ లు చెత్తతో నిండి పో వడం వల్ల వరద నీరు నిలిచి ఇళ్లలోకి చేరింది. వెంటనే జె సి బి తో పూడిక తీయడం వల్ల నిలిచిన నీరంతా బయటకు వెళ్లి పోవడం



వల్ల ఆ ప్రాంతం ప్రజలు ఒక్క సారిగా ఊపిరి పీ ల్చుకున్నారు. లోతట్టు ప్రాంతం లో ఉన్న ఎస్సీ కాలనీ లో అనే క ఇళ్లలోకి వర్షం పడిన ప్పుడ ల్లా వర్షపు నీరు పూర్తిగా ఇళ్ల లోకి చొరబడి ఆస్తులన్నీ ధ్వం సం అవుతున్నాయి. ముంద స్తు చర్యలు తీసు కోలేకపోవ డం వల్ల ప్రజలు తీవ్రఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు. సిరి కొండ మండల కేంద్రం సమీపం లో ఉన్న కొండాపూర్ తాత్కాలి క బ్రిడ్జి



పై నుంచి మళ్లీ వరద నీరు ఉప్పొంగి పారింది. ప్రతీ సంవత్సరం ఈ రోడ్డు కొట్టుకు పోతూనే ఉంది. అధికారులు, పాలకులు, తాత్కాలిక మర మ్మతులు చేయడం వల్ల కోట్లా ది రూపాయలు బూడిదలో పోసిన పన్నీరులా మారుతు న్నాయి.శనివారం ఉదయం కురిసిన వర్షం వల్ల కొండాపూర్ బ్రిడ్జి, పాత రోడ్డు మళ్లీ కొట్టుకు పోయే ప్రమాదం ఏర్పడింది. వ ర్షం ఒక్క సారిగా నిలిచి పోవ డం వల్ల ముప్పు తప్పింది. గతంలో కొండాపూర్ సమీపం లో నూతన బ్రిడ్జి మంజూరైన ప్పటికీ నాలుగు సంవత్సరా లుగా ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఇదిలా ఉండగా సిరికొం డ మండలంలోని కుంటగూ డా, తుమ్మల్ పాడు, ధర్మసాగ ర్, నారాయణపూర్, తదితర గ్రామాల సమీపంలో ఉన్న వా గులు ఉప్పొంగి పారడం



వెల్ల ఆయా గ్రామాల ప్రజల కు కొద్ది సేపు బాహ్య ప్రపంచం తో స త్సంబంధాలు తెగి పోయాయి. ఈ మండలంలో ఇంకా అనేక గ్రామాలలో రోడ్లు, కోతకు గురై నట్లు సమాచారం. గతంలో ఈ మండలంలో అనేక గ్రామాల్లో ప్రజల రాక పోకలకు అంతరా యం కలగ కుండా లక్షలాది రూపాయలు వెచ్చించి పాత బ్రిడ్జీలకు మరమ్మతులు జరి పించారు. తాత్కాలిక రోడ్డు ని ర్మించారు. ఇచ్చోడ, సిరికొండ, బజార్ హత్నూర్, బోథ్, ఇంద్ర వెల్లి,నేరడిగొండ,గుడి హత్నూ ర్, జైనథ్, బేల, తాంసి తలమ డుగు,



నార్నూర్, బీంపూర్, గా దిగూడ, ఉట్నూర్, తదితర మండలాల్లో సైతం వాగులు ఉప్పొంగి పొర్లాయి. ఈ మం డలాల్లో కూడా అనేక రోడ్లు క ల్వర్టులు కొట్టుకు పోయినట్లు సమాచారం. వాగుల పక్కన ఉన్న వేలాది ఎకరాల్లో పంట లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాలలో పంట నష్టం వాటి ల్లింది. వేలాది ఎకరాలలో పం ట పొలాలు, కోతకు గురయ్యా యి. ఇసుక మేటలు వేసింది. నిర్మల్, ఆసిఫాబాద్, మంచి ర్యాల, ఆదిలాబాద్ తదితర జిల్లాలలో సైతం వాగులు పెద్ద ఎత్తున ఉప్పొంగి పారాయి. చె రువులు పూర్తిగా నిండి తెగిపో యే ప్రమాద స్థితికి చేరుకున్నా యి. నేరడిగొండ మండలం కుం టాల, బోథ్ మండలం పొచ్చెర, ఇచ్చోడ మండలం గాయిత్రి గుండం, బజార్ హత్నూర్ మం డలం కనకాయి జలపాతాలు ఉప్పొంగి పారడంతో అక్కడికి ప్రయాణికులను, సందర్శకుల ను నిలిపివేశారు. పొచ్చెర జల పాతం వద్ద కూడా వరద ఉధృ తి వల్ల సందర్శకులను ఎవరిని కూడా అనుమతి ఇవ్వడం లే దు. ప్రాజెక్టులు సైతం పూర్తిగా నిండి పోయాయి. ప్రాజె క్టుల లో నీరు పెద్ద ఎత్తున చేరడం వల్ల అధికారులు అప్రమత్త మయ్యారు. ఆదిలాబాద్ జిల్లా సాథ్ నాల, మత్తడి వాగు, పెన్ గంగా ప్రాజెక్టులలోకి భారీగా నీ రు వచ్చి చేరుతుంది. నిర్మల్ జిల్లా కడెం, గడెన్న వాగు, స్వర్ణ ప్రాజెక్టులకు నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరింది. దీంతో అధికారు లు అప్రమత్తమై రెడ్ అలర్ట్ ప్ర కటించి దిగువ ప్రాంతాల లోత ట్టు ప్రాంతాల గ్రామాల ప్రజల ను అప్రమత్తం చేశారు. పరివా హక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రాజెక్టులలో నీటిమట్టం పెరిగి పోవడంతో గేట్లు ఎత్తి వేసి నీ టిని వెనువెంటనే కిందికి వదు లు తున్నారు.

## ప్రాజెక్టు ల గేట్లు ఎత్తివేత

ఎగువ ప్రాంతంలో భారీ వర్షా లు కురిసిన కారణంగా కడెం ప్రాజెక్టులోకి భారీ వరద నీరు చేరింది దీంతో ప్రాజెక్టు అధికా రులు అప్రమత్తమై గేట్లని ఎత్తి వేశారు. దిగువ ప్రాంతానికి నీ టిని వదిలేస్తున్నారు. ఈ ప్రాజె క్టుతో పాటు ఉమ్మడి జిల్లా లో ని గడ్డెన్న వాగు, స్వర్ణ వాగు, మత్తడి వాగు, సాత్నాల ప్రాజె క్టుల గేట్లు సైతం ఎత్తివేసి నీరు ను దిగువ ప్రాంతానికి వదిలా రు. ముందుగా అధికారులు దిగువన ఉన్న పరివాహక ప్రాం త ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిం చారు. ఉమ్మడి జిల్లాలోని స్వర్ణ, గడెన్న వాగు, సాథ్ నా ల, మత్తడి వాగు, కొమురం భీం ప్రాజెక్టు,లలో కూడా వరద నీరు పోటెత్తింది ఈ ప్రాజెక్టులు ప్రమాద స్థాయికి చేరుకున్నా యి.

## ఉగ్రరూపం దాల్చిన పెన్ గంగా

తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్రలో కూడా ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కుర వడం వల్ల పెన్ గంగా నది ఉ ప్పొంగిపారుతోంది. పెన్ గంగా నదిలోకి వరద నీరు పోటెత్తడం తో అధికారులు ఆ పరివాహక ప్రాంత ప్రజలను, రైతులను, అ ప్రమత్తం చేశారు. ఈ పరివాహ క ప్రాంతాలలో ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వేలాది ఎకరా ల్లో పంటలు తీవ్రంగా దెబ్బతి న్నాయి. వేలాది ఎకరాలలో పంట కొట్టుకుపోయింది.



# గోపాలకృష్ణ.. గోకుల కృష్ణ





**బోథ్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

సోనాల మండల కేంద్రంలోని రామాలయంలో గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శనివారం పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులు పూజలు నిర్వహించారు. ముకుంద నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. జగన్నాథ స్వామి అవతారంలో దర్శనమిచ్చాడు. ముఖ్యంగా భక్తులు తమ పిల్లలకు కన్నయ్య వేషాలలో అలంకరించి మురిసిపోయారు. అలాగే చెడుపై ఎప్పుడు మంచే విజయం సాధిస్తుందని, చెడును సంహరించడానికి పలు అవుతారాలను ఎత్తిన గొప్ప పురుషుడు గోపాలుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న పొచ్చెర జలపాతం

**బోథ్,ఆగస్టు16(ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతాము శనివారం కురిసిన భారీ వర్షపాతానికి పరవళ్ళు తొక్కుతు ఉదృతంగా ప్రవహించింది. దీంతో భారీ వర్షాల కారణంగా జలపాత సందర్శన నిలిపివేశారు.అలాగే రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉండనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించడం తో జలపాతాల సందర్శనకు పర్యటకులు రాకపోవడమే మంచిది అని ఎఫ్ ఆర్ ఓ



ప్రణయ్ తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ ఆర్ ఓ తెలుపుతూ భారీ వర్షాలు కురిసే సమయంలో జలపాతాలు ఎగువనర్చి వచ్చే నీరుతో ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా బయటకు రాకుండా ఇంటి వద్దనే ఉండాలని సూచించారు.

# కడెం వాగులో ఓ జాలరి గల్లంతు

**కడెం,ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**



కడెం వాగులో ఓ జాలరి (చేప లుపట్టే వ్యక్తి) గల్లంతయ్యాడు. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు వర ద గేట్ల క్రింద చేపలు పడుతుం డగా జాలరి ఒక్క సారిగా గేట్లు ఎత్తివేయడంతో వరద తాకిడి కి జాలరి కొట్టుకు పోయి నట్లు తెలుస్తోంది. శనివారం ఉద యం కడెం వాగులో కడెం మం డలం కన్నాపూర్ గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి గంగాధర్ (45)అనే జాలరి కడెం వాగు లో చేపల వేటకు వెళ్లి వరద లో చిక్కుకున్నాడు. కడెం ప్రాజె క్టు వరద గేట్లు కంటిన్యూ గా 16 గేట్లు ఎత్తివేయడంతో తీవ్ర వరద ఉధృతి పెరగడంతో ఆ ప్రవాహానికి గంగాధర్ కొట్టుకు పోయాడు. గంగాధర్ కొట్టుక పోయిన ప్రాంతం లో వెంటనే పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృం దం సభ్యులు గాలింపు చర్య లు చేపట్టారు. అయినా అప్ప టికే వరద ఉధృతి మరింత పె రగడంతో గంగాధర్ ఆచూకీ లభించలేదు. దాదాపు వరద లో దూర ప్రాంతానికి కొట్టుకు పోయి ఉంటాడని అధికారులు భావిస్తున్నారు. గంగాధర్ ఆచూకీ కోసం ఇంకా గాలిస్తు న్నామని అధికారులు చెప్పా రు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

# కడెం ప్రాజెక్టుకు భారీగా వరద

## 18 గేట్లు ఎత్తివేత -దిగువకు నీరు విడుదల

**కడెం, ఆగష్టు 16, (ప్రజా జ్యోతి)**

నిర్మల్ జిల్లాతో పాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు బారి గా వరద నీరు వచ్చి చేరుతోం ది. వరదఉధృతి వేగంగా పెరు గుతోంది. దీంతో కడెం ప్రాజెక్టు డేంజర్ జోన్ లోకి వెల్లడం తో అప్రమత్తమైన కడెం ప్రాజెక్టు అధికారులు శనివారం ప్రాజెక్టు కు చెందిన ఒకటి తర్వాత ఒక టి మొత్తం 18 వరద గేట్లు ఎత్తి వేశారు. దిగువకు నీటిని వదు లుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజె క్టు లోకి 86994 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు18 వరద గేట్లు ఎత్తి వేసి 1,56, 376 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరి లోకి అధికారులు వదులుతు న్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థా యి నీటి మట్టం 700 అడుగు లు (4.699 టీఎంసీ)లు కాగా ప్రస్తుత నీటి మట్టం 694.525 అడుగులు (3.224 టీఎంసీ) లలోప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. ఇంకా రెండు రోజులు ఇలాగే భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాం త ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ప్రవాహ ప్రాంతాలకు ఎ వరు కూడా వెళ్ల కూడదని అధి కారులు హెచ్చరిక లు జారీ చే స్తున్నారు.



# కడెం ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**కడెం,ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మబొజ్జు పటేల్‌తో కలిసి శనివారం సాయంత్రం కడెం ప్రాజెక్టును పరిశీలించా రు.ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటి ఇన్ఫ్లో, అవుట్ ఫ్లోపై కలె క్టర్ అధికారులను అడిగి తెలు సుకున్నారు. గేట్లు ఎత్తిన నేప థ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందు గానే అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాజెక్టు భద్రతపై ఎటువంటి లోపం లేకుండా ని రంతరం పర్యవేక్షణ కొనసాగిం చాలని సంబంధిత శాఖల అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ వరద ముప్పు తలెత్తకుం డా అధికారులు జాగ్రత్తలు తీ సుకోవాలని, కడెం ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీటిపై ప్రజలకు ముందుగానే సమా చారం చేరేలా చర్యలు చేపట్టా లని తెలిపారు. అనంతరం ఎ మ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ మా ట్లాడుతూ ప్రజలప్రాణ, ఆస్తి ర క్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉం దని, అధికారులు సమన్వ యం చేసుకుని ముందస్తు చ ర్యలు చేపట్టాలని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఈఈ విట్టల్, ఎమ్మార్వో ప్రభాకర్, ఎంపీడీవో అరుణ,రెవెన్యూ, పోలీసు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠ శాల, కళాశాలను సందర్శించి న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**ఇచ్చోడ, ఆగష్టు 16, (ప్రజా జ్యోతి)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇచ్చో డ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆ వరణలోకి వరద నీరు బారిగా చేరడంతో జల దిగ్బంధంలో చిక్కుకుంది. ఈ విషయం తె లుసుకున్న జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, అదనపు కలెక్టర్ శ్యా మలా దేవి లు సందర్శించి పరి శీలించారు. గిరిజన సంక్షేమ శాఖ గురుకుల జూనియర్ క ళాశాల, పాఠశాల ప్రహరీ గోడ గతంలో కూలిపోవడం వెల్ల ప క్క నుండి వెలువడే వాగు ప్ర స్తుతం ఎడతెరిపి లేకుండా కు రుస్తున్న భారీ వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహించడం తో స్కూల్ ఆవరణ లోకి చేరింది. వర్షం నీరు నిండి పోవడంతో పాఠశాల, కళాశాల రెండు కూ డా జల దిగ్బంధం లో చిక్కుకు న్నాయి. విద్యార్థులు ఎవరు కూడా బయటకు వెల్ల కుండా సిబ్బంది నివారించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరుణ దేవుడు కరుణించడంతో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా 2%అం% ఫ్లోర్ లోకి మార్చారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రహరీగోడ నిర్మాణా నికి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిం దని, వర్షాకాలం పూర్తికాగానే యుద్ధ ప్రాతి పదికన ప్రహరీ గోడను నిర్మించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఎప్పటి క ప్పుడు పర్యవేక్షిస్తూ సమాచా రం అందించాలని తహసీల్దార్ సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు.



# అత్యవసర సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్‌లు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 16, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జి ల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతా ల్లో అత్యవసర పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అం దించేందుకు జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను ము న్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తక్షణ సహాయం, ఫిర్యాదుల పరిష్కారం కోసం క్రింది నంబర్ల కు సంప్రదించవచ్చునని ఆయ న సూచించారు:

జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 1800 425 1939
మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్: 94921 64153

ఈ నంబర్లకు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వెంటనే స్పందనకు చ ర్యలు తీసుకోవాలని అధికారు లను ఇప్పటికే ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, భారీ వర్షాల నేపథ్యం లో ఎవ్వరూ అవసరం లేకుం డా బయటకు రావద్దని, అత్య వసర పరిస్థితుల్లో మాత్రమే తగిన జాగ్రత్తలతో బయటకు రావాలని సూచించారు. వర్షం తగ్గే వరకు తగిన భద్రతా చర్య లు తీసుకుంటూ, ప్రభుత్వ స హాయ కేంద్రాల నుండి అందిం చే సమాచారం, సూచనల మే రకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేడు శ్రీ హనుమ సహిత గరుత్మంతుని విగ్రహ ప్రతిష్టాపన

**లక్ష్మణ చాంద, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

మండలంలోని చామన పెల్లి గ్రామంలో గల శ్రీ రామ ఆలయ ప్రాంగణంలో శ్రీ హనుమ సహిత గరుత్మంతుని నూతన విగ్రహ ప్రతిష్టాపన తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడ నేడు ఆదివారం రోజున నిర్వహిస్తున్నట్లు రామాలయ కమిటీ సభ్యులు




గ్రామస్తులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### భారీ వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరె న్స్ ద్వారా సమీక్ష



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు, 16 (ప్రజా జ్యోతి)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు, అధికా రులు అప్రమత్తం గా ఉండాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శించారు. జిల్లాలో కొనసాగు తున్న భారీ వర్షపాతం పరిస్థితి ని దృష్టిలో ఉంచుకుని శని వా రం జిల్లా క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా గూగుల్ మీట్ వేదికగా జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, తహసీల్దార్లు, ఇరి గేషన్ శాఖ అధికారులతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించి ప లు కీలక అంశాలపై సమీక్ష ని ర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించా రు. ముఖ్యంగా లోతట్టు ప్రాం తాల్లో నిఘా ముమ్మరం చేయా లని, అవసరమైన చోట సహా యక బృందాలను సిద్ధంగా ఉం చాలని సూచించారు.వర్షానికి ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి న గ్రామాలు, కాలనీల్లో వెంటనే నీటిని తొలగించి శానిటేషన్ చ ర్యలు చేపట్టాలని డిపివో ను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఫీవర్ సర్వే లు నిర్వహించి తగిన వైద్య సే వలు అందించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వై ద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధి కారికి సూచించారు. పునరా వాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎస్ ఎచ్ జి గ్రూపులు , మెప్మా సహకారంతో రూరల్ , అర్బన్ ప్రాంతాల్లో స్నాక్స్, డిన్నర్ ఏ ర్పాట్లను పకడ్బందీగా నిర్వ హించాలని ఆదేశించారు. ఎ క్కడైనా సహాయ, సహకారాల్లో లోపం లేకుండా చూసుకోవాల న్నారు. వర్షంతో రోడ్లు, వంతెన లు దెబ్బతిన్న చోట్ల వివరాలు సేకరించి తాత్కాలిక మరమ్మ త్తులు వెంటనే చేయాలనీ, శా శ్వత పరిష్కారాల కోసం తగిన ఎస్టిమేట్లు పంపించాలని సూ చించారు. నాళాలు, మురుగు కాలువలు శుభ్రపరచడం ద్వా రా నీటి నిల్వలు లేకుండా చూ డాలని సూచించారు.ఇరిగేషన్ శాఖ అధికారులకు డ్యామ్‌లు, చెరువులు, వాగులు వద్ద నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ అవస రమైన నివేదికలను సమ ర్పిం చాలన్నారు. సాత్నాల, మత్తడి వాగు, కొరాట బ్యారేజీల వద్ద నీటిమట్టం ఎప్పటికప్పుడు తె లుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలు కాజ్‌వేలు, వాగులు, నదుల వ ద్దకు



వెళ్లకుండా ఉండేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయ తీ, ఇరిగేషన్ శాఖలు పరస్పర సమన్వయంతో చర్యలు తీసు కోవాలని, అవసరమైన చోట ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాలని ఆదేశించా రు. త్రాగునీటి సరఫరా , పారి శుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాల ని అధికారులను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, వివిధ శాఖల జిల్లా అధికా రులు, తహసీల్దార్లు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీ ర్లు పాల్గొన్నారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,**

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

# ముంబైలో భారీ వర్షంతో అతలాకుతలం

## వరదలు ముంచెత్తడంతో జనం అవస్థలు

**ముంబై,**

భారీ వర్షాలు ముంబైని ముంచెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం వరదలు ముంబైని అతలాకుతలం చేశాయి. వీధులు, రోడ్లపై భారీ ఎత్తున వరద నీరు నిల్చిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. విక్రోలీ పార్క్ సైట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు చనిపోయారు.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో లాతోర్ జిల్లా వణికిపోతోంది. జిల్లాలో టెర్నా, మంజారా నదుల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వరద ముంపు ఉన్నందున నది పరివాహక ప్రాంతంలో ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లాతూర్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఒఃఉ) రెడ్ అలర్ట్ జారీ జారీ చేసింది. శనివారం తెల్లవారుజామున 1 గంటల నుంచి4 గంటల మధ్య ముంబైలో అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.పశ్చిమ ,తూర్పు శివారు ప్రాంతాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. పశ్చిమాన మరోల్ ఫైర్ స్టేషన్ లో 207 మిమీ,నారియల్వాడి స్కూల్, శాంటాక్రూజ్ 202 మిమీ వర్షపాతం నమోదు అయింది. తూర్పున ఠాగూర్ నగర్ స్కూల్, విఖ్రోలి 196 మిమీ , బిపి ఆఫీస్, విఖ్రోలి195 మిమీ లవర్షం కురిసింది.